# తెలంగాణ మిగులు నిధుల పరిశీలనకు వేసిన కమిటీ?

**మార్చి 31 తరువాయి**

**23. 'తెలంగాణ రాష్ట్రం ఎందుకు' అనే కరపత్రాలను ఎవరు 1969 ఉద్యమం సందర్భంగా విడుదల చేశారు?**
ఎ. గౌతు లచ్చన్న బి. ఎన్ జీ రంగ
సి. కొర్రపాటి పట్టాభిరామయ్య
డి. పైవారందరూ
**జవాబు : సి**

**వివరణ :**
**తెలంగాణ చరిత్ర, ఉద్యమం, కళలు – సాహిత్యం**
- 1969 ఉద్యమం సందర్భంగా 'తెలంగాణ రాష్ట్రం ఎందుకు' అనే కరపత్రాలను ఒక సదస్సులో విడుదల చేశారు
- ఈ సదస్సులోనే శాసనసభ్యులు టీ పురుషోత్తమరావు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం మ్యాప్‌ను ఆవిష్కరించారు
- ఈ తెలంగాణ మ్యాప్‌ను ఈవీ పద్మనాభం, ఆదిరాజు వెంకటేశ్వరరావు, లీడర్ పత్రిక ఎడిటర్ మునీర్ జమల్ 1969, మార్చి 7న లీడర్ పత్రిక కార్యాలయంలో రూపొందించారు
- ఈ సదస్సులోనే విద్యార్థి నేత శ్రీధర్‌రెడ్డి తొలిసారి క్విట్ తెలంగాణ అనే నినాదాన్ని ఇచ్చాడు
- తెలంగాణ ఉద్యమం నడిపించేందుకు రుద్రసేన అనే నూతన సంస్థను ప్రారంభించినట్లు విద్యార్థి నాయకులు ఈ సదస్సులో ప్రకటించారు
- ఈ సదస్సులో నగర అడ్వకేట్ జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక తెలంగాణకు శాయశక్తులా కృషిచేస్తానని వేలాది విద్యార్థులతో ప్రమాణం చేయించాడు
- వీరగడ్డ తెలంగాణ పుత్రులమైన మేము బానిస బంధాలను ఛేదించడం ద్వారా తెలంగాణకు ప్రత్యేక రాష్ట్ర ప్రతిపత్తిని సముచిత స్థానాన్ని సాధించడానికి సర్వస్వాన్ని త్యాగం చేస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నాం
- ఈ సభలో వరంగల్ విద్యార్థి సంఘం కార్యదర్శి సిద్ధులు, ఉస్మానియా ఆర్ట్స్ అధ్యక్షుడు రమాకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించే దాకా కళాశాలలకు, పాఠశాలలకు వెళ్లమని తీర్మానించారు

**కొర్రపాటి పట్టాభిరామయ్య**
- ఆంధ్రప్రాంతం తూర్పుగోదావరి జిల్లాకు చెందిన కొర్రపాటి పట్టాభిరామయ్య ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అసెంబ్లీ ముందు మార్చి 4 నుంచి నిరాహారదీక్ష చేస్తున్నాడు. ఇతన్ని మార్చి 12న అరెస్ట్ చేసి దీక్ష భగ్నం చేశారు
- మాజీ కమ్యూనిస్ట్ నాయకుడైన ఇతను తెలంగాణ ఉద్యమానికి మొదటి నుంచి తన మద్దతును తెలియజేశాడు
- ఇతను నవశక్తి పత్రిక సంపాదకులుగా పనిచేశారు



- కొర్రపాటి పట్టాభిరామయ్య తెలంగాణ రాష్ట్రం ఎందుకని కరపత్రాన్ని విడుదల చేశారు

**24. 1969, ఏప్రిల్ 11న ప్రకటించిన అష్ట సూత్ర పథకాలకు సంబంధించి కింది వాటిలో సరైనవి?**
1. తెలంగాణ మిగులు నిధులు తేల్చడానికి సుప్రీం కోర్టు జడ్జి నేతృత్వంలో ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలి
2. టీఆర్‌సీ అధికారులు విస్తృతం చేశారు
3. తెలంగాణ ప్రాంతంలో ఉద్యోగుల సర్వీస్‌లకు సంబంధించి యూపీఎస్సీ ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేశారు
4. తెలంగాణ ప్రాంత అభివృద్ధికి కావాల్సిన ప్రణాళికలు తయారు చేయడానికి టీఆర్‌సీ అధ్యక్షుడి అధ్యక్షతన ఒక ప్రాంతీయ అభివృద్ధి సంఘం ఏర్పాటు చేయడం

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1, 2 సరైనవి
బి) 2, 4 సరైనవి
సి) 1, 2, 3 సరైనవి
డి) 1, 2, 3, 4 సరైనవి
**జవాబు : సి**

**వివరణ :**
**ఈ పథకంలోని ఎనిమిది సూత్రాలు**
1. ఆంధ్రప్రాంతానికి తరలించిన తెలంగాణ మిగులు నిధుల లెక్కలు తీయడానికి సుప్రీం కోర్టు జడ్జి నేతృత్వంలో ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలి. ఒక నెలరోజుల్లో నివేదికను సమర్పించాలని ఈ సంఘాన్ని కోరారు
2. మిగులు నిధుల తరలింపు వల్ల తెలంగాణకు జరిగిన నష్టాన్ని పూరించడానికి కావాల్సిన నిధులను సమకూర్చడానికి
3. తెలంగాణ ప్రాంత అభివృద్ధికి కావాల్సిన ప్రణాళికలను తయారు చేయడానికి ముఖ్యమంత్రి అధ్యక్షతన ఒక ప్రాంతీయ అభివృద్ధి సంఘాన్ని ఏర్పాటుచేయడం. ఈ సంఘంలో ప్రణాళిక సంఘం ప్రతినిధి, తెలంగాణ ప్రాంతానికి చెందిన మంత్రివర్గ సభ్యులు, తెలంగాణ ప్రాంతీయ సంఘం అధ్యక్షులు సభ్యులుగా ఉండటం
4. నిర్ణయించిన ప్రణాళికలను అమలు చేయడానికి ప్రణాళికా సంఘం సలహాదారుని అధ్యక్షతన ఒక అధికారుల కమిటీని ఏర్పాటు చేయడం
5. తెలంగాణ ప్రాంతీయ సంఘానికి, తరువాత ఆ ప్రాంతపు అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన యంత్రాంగానికి ఇంకా ఎక్కువ అధికారులను ఇవ్వడం
6. తెలంగాణ ప్రాంతంలోని ఉద్యోగాలను స్థానికులకే ఇవ్వడానికి కావాల్సిన రాజ్యాంగ పరమైన కట్టుదిట్టాలను చేయడం
7. తెలంగాణ ప్రాంతంలోని ఉద్యోగుల సర్వీసులకు సంబంధించి సమస్యల పరిష్కారానికి యూపీఎస్సీ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేయడం
8. తెలంగాణ అభివృద్ధికి సంబంధించి సమస్యలపై కేంద్రప్రభుత్వం నిరంతరం శ్రద్ధ చూపించాల్సిన అవసరం ఉన్న దృష్ట్యా కనీసం ఆరుమాసాలకు ఒకసారి ప్రధానమంత్రి సమక్షంలో అభివృద్ధి కమిటీ సమావేశాలను జరపడం

- అష్టసూత్ర పథకం అమలుకు 1969, ఏప్రిల్ 25న ప్రభుత్వం ముఖ్యమంత్రి అధ్యక్షతన ఒక ఉన్నతాధికార సంఘాన్ని ఏర్పాటు చేశారు. దీన్నే తెలంగాణ అభివృద్ధి కమిటీగా వ్యవహరిస్తారు

## గ్రూప్స్ ప్రత్యేకం
### తెలంగాణ ఉద్యమ చరిత్ర

**25. కింది వాటిలో తప్పుగా ఉన్న జతలు?**
1. కుమార్ లలిత్ కమిటీ అఖిలపక్ష ఒప్పందంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వేసిన కమిటీ
2. జస్టిస్ వశిష్ఠ భార్గవ్ కమిటీ తెలంగాణ మిగులు నిధులు పరిశీలించడం కోసం వేసిన కమిటీ
3. వాంఛూ కమిటీ తెలంగాణ ఉద్యోగుల సమస్యలను అధ్యయనం చేసి ముల్కీ నిబంధనలను కొనసాగించడానికి రాజ్యాంగ సవరణ విషయంలో తగు సూచనల కోసం వేసిన కమిటీ

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1, 2 సరైనవి బి) 2, 3 సరైనవి
సి) 1, 3 సరైనవి డి) 1, 2, 3 సరైనవి
**జవాబు : డి**

**వివరణ :**
- కుమార్ లలిత్ కమిటీ అఖిలపక్ష ఒప్పందంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వేసిన కమిటీ
- జస్టిస్ వశిష్ఠ భార్గవ్ కమిటీ తెలంగాణ మిగులు నిధులు పరిశీలించడం కోసం వేసిన కమిటీ
- వాంఛూ కమిటీ తెలంగాణ ఉద్యోగుల సమస్యలను అధ్యయనం చేసి ముల్కీ నిబంధనలను కొనసాగించడానికి రాజ్యాంగ సవరణ విషయంలో తగు సూచనల కోసం వేసిన కమిటీ

**26. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. 1969, జూలై 10న తెలంగాణ పరిరక్షణల రోజు పాటించాలని కాళోజీ నారాయణ రావు పిలుపునిచ్చాడు
2. 1969, జూలై 12న తెలంగాణ ఫ్లాగ్ డే నిర్వహించారు
3. 1969, జూన్ 27న కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశాడు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 3 సరైనది డి) 1, 2, 3
**జవాబు : డి**

**వివరణ :** 1969, జూన్ 27న కాసు బ్రహ్మానంద రెడ్డి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశాడు. కానీ అధిష్ఠానం రాజీనామాను తిరస్కరించింది
- 1969, జూలై 10న తెలంగాణ పరిరక్షణల దినం పాటించాలని కాళోజీ నారాయణ రావు పిలుపునిచ్చాడు
- 1969, జూలై 12న తెలంగాణ ఫ్లాగ్ డే నిర్వహించారు

**27. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. సదాశివపేట పోలీసు కాల్పులకు నిరసనగా 1969, మార్చి 4న తెలంగాణ బంద్ మల్లికార్జున్ పిలుపునిచ్చారు
2. 1969, మార్చి 4 తెలంగాణ కోసం జరిగిన తొలిబంద్

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : డి**

**వివరణ :**
- తెలంగాణలో తొలిబంద్ సదాశివపేట పోలీస్ కాల్పులకు నిరసనగా 1969, మార్చి 3న తెలంగాణ బంద్ మల్లికార్జున్ పిలుపునిచ్చారు.
- తెలంగాణ కోసం జరిగిన తొలి బంద్ ఇదే.
- మల్లికార్జున్ సారథ్యంలో విద్యార్థులు అన్ని జిల్లాల్లో తిరిగి మరికొంత మంది విద్యార్థులను సమీకరించారు. తెలంగాణ బంద్ విజయవంతమైంది. అప్పుడు తెలంగాణ సభలో కదలిక వచ్చింది.
- మార్చి 15లోగా తెలంగాణ రక్షణలను అమలు చేయకపోతే అసెంబ్లీలో సహాయ నిరాకరణ చేయగలమని 52 మంది తెలంగాణ శాసనసభ్యులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.
- మార్చి 7న సుప్రీంకోర్టు ముల్కీ నిబంధనల అమలుపై ఇంతకుముందు ఇచ్చిన స్టే ఉత్తర్వులను ధ్రువీకరిస్తూ ఆ స్టేను ఎత్తివేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ రిట్‌ను తిరస్కరించింది.
- తదుపరి విచారణను 17కు వాయిదా వేస్తూ సూపర్ న్యూమరీ పోస్టులను సృష్టించడాన్ని కూడా నిలిపివేసింది.

**28. 1969 ఉద్యమంలో ముఖ్య తేదీలకు సంబంధించి కింది వాటిలో సరికాని జతను గుర్తించండి.**
ఎ. తెలంగాణ పోరాట రోజు – ఏప్రిల్ 15
బి. తెలంగాణ నిరసన రోజు – జూన్ 2
సి. తెలంగాణ విమోచన రోజు – జూలై 5
డి. తెలంగాణ అభ్యర్థుల రోజు – జూలై 19
**జవాబు : డి**

**వివరణ :**
- 1969, ఏప్రిల్ 9 – సామూహిక సత్యాగ్రహం
- 1969, ఏప్రిల్ 15 – తెలంగాణ పోరాటదినం
- 1969, ఏప్రిల్ 22 – తెలంగాణ వంచన దినం/ విద్రోహ దినం
- 1969, మే 1 – తెలంగాణ కోరికల దినం / డిమాండ్స్ డే
- 1969, మే 17 – తెలంగాణ మృతవీరుల దినం/ అమరవీరుల దినం
- 1969, జూన్ 2 – తెలంగాణ నిరసన దినం
- 1969, జూన్ 3 – పగసాధింపు వ్యతిరేకదినం
- 1969, జూన్ 16 – నిర్బంధ వ్యతిరేక దినం
- 1969, జూన్ 17 – తెలంగాణ మహిళల దినం
- 1969, జూలై 5 – తెలంగాణ విమోచన దినం
- 1969, జూలై 10 – నల్లజెండాల దినం, తెలంగాణ పరిరక్షణ దినం
- 1969, జూలై 12 – తెలంగాణ ఫ్లాగ్ డే, తెలంగాణ లిబరేషన్ డే
- 1969, జూలై 19 – విద్రోహుల వ్యతిరేక దినం
- 1969, నవంబర్ 1 – అభ్యర్థుల దినం

**29. 1969, జనవరి 13న తెలంగాణ ఉద్యమంలో భాగంగా మూడు సంస్థలకు సంబంధించి కింది వాక్యాల్లో సరైనది గుర్తించండి.**
1. తెలంగాణ విద్యార్థుల కార్యాచరణ సమితి మల్లికార్జునరావు
2. తెలంగాణ పరిరక్షణల సమితి వెంకట రామిరెడ్డి
3. తెలంగాణ పరిరక్షణల కమిటీ కాటం లక్ష్మీనారాయణ

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1, 2 సరైనవి బి) 2, 3 సరైనవి
సి) 3 సరైనది డి) 1, 2, 3 సరైనవి
**జవాబు : డి**

**వివరణ :** 1969, జనవరి 13న తెలంగాణ ఉద్యమంలో భాగంగా మూడు సంస్థలు
- తెలంగాణ విద్యార్థుల కార్యాచరణ సమితి మల్లికార్జునరావు
- తెలంగాణ పరిరక్షణల సమితి వెంకట రామిరెడ్డి
- తెలంగాణ పరిరక్షణల కమిటీ కాటం లక్ష్మీనారాయణ

**30. అమరవీరుల స్మారక స్థూపానికి సంబంధించి కింది వాటిలో సరైనవి?**
1. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం 1969లో అమరులైన వారి జ్ఞాపకార్థం దీన్ని నెలకొల్పాలని నిర్ణయించారు
2. ఈ స్థూపాన్ని యాదగిరి రావు చెక్కారు
3. ఈ స్థూప నిర్మాణం 1985లో పూర్తయింది

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1, 2 సరైనవి బి) 2, 3 సరైనవి
సి) 1, 3 సరైనవి డి) 1, 2, 3 సరైనవి
**జవాబు : ఎ**

**వివరణ :** ప్రత్యేక తెలంగాణ ఉద్యమం 1969లో అమరులైన వారి జ్ఞాపకార్థం స్మారక స్థూపాన్ని నెలకొల్పాలని శ్రీధరరెడ్డి నిర్ణయించారు
- ఈ స్థూపం శంకుస్థాపన కార్యక్రమానికి పోలీసులు అనుమతి ఇవ్వలేదు. అయినా అనేక నిషేధాజ్ఞలను ఉల్లంఘించి అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్ పార్క్‌లో 1970, ఫిబ్రవరి 23న అమరవీరుల స్మారక చిహ్నానికి నగర్ మేయర్ ఎస్ లక్ష్మీనారాయణ శంకుస్థాపన చేశారు.

**దొమ్మటి తిరుపతి**
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్



## విద్య, ఉద్యోగ సమాచారం

### ఎడ్‌సిల్‌లో...
**ఎడ్‌సిల్ ఇండియా లిమిటెడ్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- మొత్తం ఖాళీలు: 103
- పోస్టులు: కెరీర్ అండ్ మెంటల్ హెల్త్ కౌన్సెలర్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 20
- వెబ్‌సైట్: https://www.edcilindia.co.in

### మెకాన్ లిమిటెడ్‌లో..
**భారత ప్రభుత్వ సంస్థ మెకాన్ లిమిటెడ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- మొత్తం ఖాళీలు: 4
- పోస్టులు: సీనియర్ మెడికల్ ఆఫీసర్, డిప్యూటీ మేనేజర్, సీనియర్ మేనేజర్
- దరఖాస్తు, చివరితేదీ, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- వెబ్‌సైట్:https://www.meconlimited.co.in

### పోస్ట్ పేమెంట్ బ్యాంక్‌లో..
**ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- మొత్తం ఖాళీలు: 3
- పోస్టులు: చీఫ్ కంప్లయిన్స్ ఆఫీసర్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, ఇంటర్నల్ అంబుడ్స్‌మెన్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: ఏప్రిల్ 18
- వెబ్‌సైట్: https://ipponline.com

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్
**పోటీ పరీక్షల ప్రత్యేకం**
- గ్రూప్–డి హైకోర్టు : జనరల్ స్టడీస్, కరెంట్ అఫైర్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# భారత్‌లో తొలి లిఖిత రాజ్యాంగ చట్టం ఏది?

**(మార్చి 31 తరువాయి)**

## ఆర్.ఆర్.బి, గ్రూప్స్ ప్రత్యేకం
### పాలిటీ

**131. రాజ్యసభ చర్చల్లో 24 మంది అమెరికన్లు ఎన్ని రోజులు పాల్గొన్నారు?**
ఎ) 7 రోజులు బి) 12 రోజులు
సి) 30 రోజులు డి) 33 రోజులు

**132. కింది అంశాల్లో సరైన జవాబును గుర్తించండి.**
ఎ. దేశ విభజన అనంతరం రాజ్యాంగ సభలో ముస్లిం సభ్యుల సంఖ్య –32
బి. ముసాయిదా రాజ్యాంగంపై రాజ్యాంగసభలో 114 రోజులు సమగ్ర చర్చ జరిగింది
సి. రాజ్యాంగ సభ సమావేశాలను ముస్లిం లీగ్ బహిష్కరించడంతో భారతజాతీయ కాంగ్రెస్ ప్రాతినిధ్యం 69శాతం నుంచి 82 శాతానికి పెరిగింది
డి. రాజ్యాంగ సభలో ప్రసంగించిన ఆంగ్లేయుడు సర్ స్టాఫర్డ్ క్రిప్స్
ఎ) ఎ, బి, డి బి) ఎ, బి, సి
సి) ఎ, సి, డి డి) ఎ, బి, సి, డి

**133. లాహోర్‌లో రావి నది ఒడ్డున జవహర్ లాల్ నెహ్రూ అధ్యక్షతన ఎప్పుడు జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశం సంపూర్ణ స్వరాజ్ తీర్మానాన్ని ఆమోదించింది?**
ఎ) 1929, జనవరి 26
బి) 1929, జనవరి 31
సి) 1930, జనవరి 11
డి) 1929, డిసెంబర్ 31

**134. భారతజాతీయ కాంగ్రెస్ నిర్వహించిన కరాచీ సమావేశానికి సంబంధించి సరైన జవాబును గుర్తించండి.**
ఎ. ఈ సమావేశంలో భారత్‌కు స్వాతంత్ర్యాన్ని ఇవ్వాలని తీర్మానించారు
బి. ఈ సమావేశం 1931లో జరిగింది
సి. ఈ సమావేశానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ అధ్యక్షత వహించారు
డి. భారతదేశానికి ఎలాంటి రాజ్యాంగం ఉండాలో ఈ సమావేశంలో తీర్మానించారు
ఎ) బి, సి, డి బి) ఎ, బి, సి, డి
సి) ఎ, సి, డి డి) ఎ, బి, డి

**135. రాజ్యాంగ సభ తాత్కాలిక పార్లమెంట్‌గా విధులు నిర్వహించేటప్పుడు అధ్యక్షులుగా ఎవరు వ్యవహరించారు?**
ఎ) గణేష్ వాసుదేవ మౌలాంకర్
బి) డా. సచ్చిదానందసిన్హా
సి) విఠల్ భాయ్ పటేల్
డి) అనంతశయనం అయ్యంగార్

**136. కింది అంశాల్లో సరైన జవాబును గుర్తించండి.**
ఎ. రాజ్యాంగసభను ఉద్దేశించి మొదటి సారి ప్రసంగించిన బ్రిటిష్ గవర్నర్ జనరల్ – లార్డ్ వేవెల్
బి. రాజ్యాంగసభను ఉద్దేశించి చివరిగా ప్రసంగించిన బ్రిటిష్ గవర్నర్ జనరల్ – లార్డ్ మౌంట్ బాటన్
సి. రాజ్యాంగ పరిషత్ తాత్కాలిక పార్లమెంట్‌గా విధులను నిర్వహించేటప్పుడు ఉపాధ్యక్షులుగా వ్యవహరించింది – అనంతశయనం అయ్యంగార్
ఎ) ఎ, సి బి) ఎ, బి
సి) బి, సి డి) ఎ, బి, సి

**137. అంతర్జాతీయ న్యాయస్థానంలో న్యాయమూర్తిగా పనిచేసిన ఏ భారతీయుడు చిత్తు రాజ్యాంగ నిర్మాతగా కూడా పేరొందారు?**
ఎ) మోతీలాల్ నెహ్రూ
బి) మౌలానా అబుల్ కలాం ఆజాద్
సి) బెనగల్ నరసింగరావు
డి) దామోదర్ స్వరూప్ సేథ్

**138. 1950, జనవరి 26 నుంచి మనం వైరుధ్యాలతో కూడిన జీవనంలోకి ప్రవేశించబోతున్నాం. రాజకీయాల్లో సమానత్వం ఉంటుంది కానీ, సామాజిక, ఆర్థిక రంగాల్లో అసమానత్వం కొనసాగుతుంది. అని ఎవరు వ్యాఖ్యానించారు?**
ఎ) బీఆర్ అంబేద్కర్
బి) ప్రామథ్ రంజన్ ఠాగూర్
సి) జవహర్‌లాల్ నెహ్రూ
డి) కేఎం మున్షీ

**139. శాసన వ్యవస్థ రూపొందించిన శాసనాలు రాజ్యాంగ బద్ధంగా ఉంటే అవి చెల్లుబాటు అవుతాయని న్యాయవ్యవస్థ తీర్పు చెప్పడాన్ని ఏమంటారు?**
ఎ) అల్ట్రావైర్స్ బి) ఇంట్రావైర్స్
సి) లేమ్‌డక్ ప్రాసెస్
డి) జ్యుడీషియల్ ఇన్‌ఫ్రా

**140. ఏ చట్టం ప్రకారం భారత్‌లోని మొత్తం 11 బ్రిటిష్ పాలిత రాష్ట్రాలకు గాను 6 రాష్ట్రాల్లో ద్విసభా విధానం ప్రవేశపెట్టారు?**
ఎ) మింటోమార్లే సంస్కరణల చట్టం, 1909
బి) మాంటేగ్ చెమ్స్‌ఫర్డ్ సంస్కరణల చట్టం, 1919
సి) భారతప్రభుత్వ చట్టం, 1935
డి) భారత స్వతంత్ర్య చట్టం, 1947

**141. సరైన జవాబును గుర్తించండి.**
ఎ. భారతదేశం 1949లో కామన్‌వెల్త్ కూటమిలో సభ్యత్వం పొందింది
బి. భారతదేశం 1945లో ఐక్యరాజ్య సమితిలో సభ్యత్వం పొందింది
సి. భారత్‌లో అధికారానికి మూలం ప్రజలు
ఎ) ఎ, బి బి) ఎ, బి, సి
సి) ఎ, సి డి) బి, సి

**142. సరైన జవాబును గుర్తించండి.**
ఎ. ప్రపంచంలో తొలిసారి రాజ్యాంగపరిషత్‌ను ఏర్పాటు చేసుకున్న దేశం – అమెరికా
బి. ఫిలడెల్ఫియా కన్వెన్షన్ అనేది అమెరికా రాజ్యాంగ పరిషత్
సి. బ్రూక్‌మూన్ అనేది జపాన్ రాజ్యాంగ పరిషత్
డి. భారత్‌లో తొలి లిఖిత రాజ్యాంగ చట్టం – 1773 రెగ్యులేటింగ్ చట్టం
ఎ) ఎ, బి, సి బి) ఎ, బి, సి, డి
సి) ఎ, సి, డి డి) ఎ, బి, డి

**143. కింది అంశాల్లో సరైన జవాబును గుర్తించండి.**
ఎ. స్వతంత్ర పాకిస్థాన్‌కు మొదటి గవర్నర్ జనరల్ – మహ్మద్ అలీజిన్నా
బి. భారత స్వాతంత్ర్య సమయంలో ఇంగ్లండ్ రాజు – 6వ జార్జ్
సి. స్వతంత్ర్య భారతదేశానికి మొదటి, చివరి బ్రిటిష్ గవర్నర్ జనరల్ – లార్డ్ మౌంట్ బాటన్
డి. స్వతంత్ర పాకిస్థాన్‌కు మొదటి ప్రధాని – రెహ్మత్ అలీ
ఎ) ఎ, సి, డి బి) ఎ, బి, సి
సి) ఎ, బి, సి, డి డి) బి, సి, డి

**144. స్వతంత్ర భారతదేశానికి మొదటి, చివరి భారతీయ గవర్నర్ జనరల్‌గా ఎవరు వ్యవహరించారు?**
ఎ) సర్దార్ వల్లభాయ్ పటేల్
బి) భోగరాజు పట్టాభిసీతారామయ్య
సి) వినోబా భావే
డి) సీ రాజగోపాల చారి


**145. జమ్మూ కశ్మీర్ స్వదేశీ సంస్థానాన్ని దాని పాలకుడు రాజా హరిసింగ్ భారత్ యూనియన్‌లో కలుపుతూ విలీన ఒప్పందాన్ని ఎప్పుడు కుదుర్చుకున్నారు?**
ఎ) 1947, సెప్టెంబర్ 26
బి) 1947, అక్టోబర్ 26
సి) 1947, నవంబర్ 26
డి) 1947, డిసెంబర్ 26

**146. కింది అంశాల్లో సరైన జవాబును గుర్తించండి.**
ఎ. ప్రజాభిప్రాయ సేకరణ (రెఫరెండం) ద్వారా జునాగఢ్ సంస్థానం 1948లో భారత యూనియన్‌లో విలీనం అయ్యింది
బి. 1948, సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనం అయింది
సి. 1948, అక్టోబర్ 13న బికనీర్ సంస్థానం భారత్‌లో విలీనం అయింది
డి. దేశ విభజన అనంతరం పాకిస్తాన్ నుంచి ఇండియాకు సుమారు 8 మిలియన్‌లు శరణార్థులు వలసవచ్చారు
ఎ) ఎ, బి, సి, డి బి) ఎ, బి, సి
సి) ఎ, సి, డి డి) ఎ, బి, డి

**147. మహాత్మాగాంధీ కలకత్తాలో 24 గంటలు నిరాహార దీక్షను ఎప్పుడు నిర్వహించారు?**
ఎ) 1947, ఆగస్ట్ 15
బి) 1947, ఆగస్టు 18
సి) 1948, జనవరి 9
డి) 1948, జనవరి 26

**148. వివిధ చట్టాలు, అవి రూపొందిన కాలంలో గవర్నర్ జనరల్స్‌గా వ్యవహరించిన వారికి సంబంధించి సరైన జవాబును గుర్తించండి.**
ఎ. పిట్స్ ఇండియా చట్టం 1784 — 1. వారన్ హేస్టింగ్స్
బి. చార్టర్ చట్టం 1813 — 2. మార్క్వస్ హేస్టింగ్స్
సి. చార్టర్ చట్టం, 1853 — 3. లార్డ్ కానింగ్
డి. భారత ప్రభుత్వ చట్టం, 1858 — 4. లార్డ్ డల్హౌసీ
ఎ) ఎ–1, బి–2, సి–4, డి–3
బి) ఎ–2, బి–1, సి–3, డి–4
సి) ఎ–1, బి–2, సి–3, డి–4
డి) ఎ–3, బి–2, సి–4, డి–1

**149. వివిధ చట్టాలు అవి రూపొందించిన కాలంలో గవర్నర్ జనరల్స్‌గా వ్యవహరించిన వారికి సంబంధించి సరైన జవాబును గుర్తించండి.**



ఎ. చార్టర్ చట్టం 1793 — 1. లార్డ్ కానింగ్
బి. ఇండియన్ కౌన్సిల్ చట్టం, 1861 — 2. వెల్లింగ్‌టన్
సి. ఇండియన్ కౌన్సిల్ చట్టం, 1892 — 3. లాన్స్‌డౌన్
డి. భారత ప్రభుత్వ చట్టం, 1935 — 4. జాన్ షోర్
ఎ) ఎ–2, బి–1, సి–3, డి–4
బి) ఎ–4, బి–1, సి–2, డి–3
సి) ఎ–4, బి–1, సి–3, డి–2
డి) ఎ–1, బి–2, సి–3, డి–4

**150. బ్రిటిష్ పాలనా కాలంలో భారత్‌లో జరిగిన వివిధ కీలక సంఘటనల కాలంలో బ్రిటన్ ప్రధానులుగా వ్యవహరించిన వారికి సంబంధించి సరైన జవాబును గుర్తించండి.**
ఎ. సైమన్ కమిషన్ — 1. రామ్సే మెక్ డొనాల్డ్
బి. రౌండ్ టేబుల్ సమావేశాలు — 2. బాల్డ్విన్
సి. ఆగస్ట్ ప్రతిపాదనలు — 3. క్లైమెంట్ అట్లీ
డి. క్రిప్స్ రాయబారం — 4. విన్‌స్టన్ చర్చిల్
ఎ) ఎ–3, బి–1, సి–4, డి–2
బి) ఎ–2, బి–1, సి–4, డి–3
సి) ఎ–2, బి–4, సి–1, డి–3
డి) ఎ–1, బి–2, సి–3, డి–4

**151. అవినీతిపరులైన ప్రజాప్రతినిధులను నిర్ణీత పదవీకాలం కంటే ముందే వెనుకకు పిలిచి పదవి నుంచి తొలగించడాన్ని ఏమంటారు?**
ఎ) రెఫరెండం (ప్రజాభిప్రాయ సేకరణ)
బి) ప్లెబిసైట్
సి) రీకాల్ డి) ఇనిషియేటివ్

**152. భారత యూనియన్‌లో జమ్మూకశ్మీర్ విలీన ఒప్పందాన్ని కింది ఏ విధంగా పిలుస్తారు?**
ఎ) ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ అడాప్షన్
బి) ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ యాక్సెషన్
సి) ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ మెర్జింగ్
డి) ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ కంపోజ్

**153. భారత్‌లో జమ్మూకశ్మీర్ విలీనమైన ఒప్పందంపై ఎవరెవరు సంతకాలు చేశారు?**
ఎ) సర్దార్ వల్లభాయ్ పటేల్ – రాజా హరిసింగ్
బి) వీకే కృష్ణమీనన్ – రాజా హరిసింగ్
సి) బల్దేవ్ సింగ్ – రాజా హరిసింగ్
డి) జవహర్‌లాల్ నెహ్రూ – రాజా హరిసింగ్

**154. 2019 కంటే ముందు జమ్మూకశ్మీర్‌కు సంబంధించి సరైన జవాబును గుర్తించండి.**
ఎ. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక రాజ్యాంగం అమల్లో ఉండేది
బి. జమ్మూకశ్మీర్ ప్రజలకు ద్వంద్వ పౌరసత్వం అమల్లో ఉండేది
సి. జమ్మూకశ్మీర్ రాష్ట్రపతి పాలనకు 3 నెలలకు మించి అమలు చేయరాదు
డి. జమ్మూకశ్మీర్ రాష్ట్రంలో ఆస్తిహక్కు ప్రాథమిక హక్కుగా కొనసాగేది
ఎ) ఎ, బి, సి బి) ఎ, బి, సి, డి
సి) ఎ, బి, డి డి) ఎ, సి, డి

**155. దేశాధినేత వారసత్వంగా కాకుండా నిర్ణీత పదవీకాలానికి ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని ఎన్నిక కావడాన్ని ఏమంటారు?**
ఎ) గణతంత్ర బి) సార్వభౌమ
సి) సామ్యవాద డి) ప్రజాస్వామ్య

**156. రాజ్యాంగ ప్రవేశిక ఆధారంగా కింది వాటిలో రాజకీయ హక్కు కానిది గుర్తించండి.**
ఎ) ఎన్నికల్లో పోటీ చేసే హక్కు
బి) ఎన్నికల్లో ఓటు వేసే హక్కు
సి) ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు
డి) దేశానికి వ్యతిరేకంగా పోరాడే హక్కు

**157. సరైన జవాబును గుర్తించండి.**
ఎ. బ్రిటన్ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యం
బి. భారతదేశం ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యం
సి. సోవియట్ రష్యా రాజ్యాంగం నుంచి సాంఘిక, ఆర్థిక న్యాయం అంశాన్ని గ్రహించారు
డి. అంటరానితనాన్ని నిర్మూలించడం ద్వారా సాంఘిక న్యాయాన్ని సాధించవచ్చు
ఎ) ఎ, బి, సి, డి బి) ఎ, సి, డి
సి) ఎ, బి, సి డి) బి, సి, డి

**158. కింది అంశాల్లో జవాబును గుర్తించండి.**
ఎ. లిబర్టీ అనే పదం లిబర్ అనే లాటిన్ భాష నుంచి ఆవిర్భవించింది
బి. లిబర్ అంటే స్వేచ్ఛ అని అర్థం
సి. ప్రభుత్వ ఆర్థిక జోక్యానికి వ్యతిరేకమైనది స్వేచ్ఛ అని సీలి పేర్కొన్నారు
డి. వ్యక్తి స్వేచ్ఛావాదాన్ని హెచ్ఎం జాన్ ప్రతిపాదించారు
ఎ) ఎ, బి, సి బి) ఎ, సి, డి
సి) ఎ, బి, డి డి) ఎ, బి, సి, డి

**159. సౌభ్రాతృత్వం అనే పదాన్ని రాజ్యాంగ ప్రవేశికలో చేర్చాలని ఎవరు ప్రతిపాదించారు?**
ఎ) మహాత్మాగాంధీ
బి) జవహర్‌లాల్ నెహ్రూ
సి) బీఆర్ అంబేద్కర్
డి) అనంతశయనం అయ్యంగార్

**160. రాజ్యాంగ ప్రవేశికలో పేర్కొన్న అంశాలను ప్రత్యక్షంగా అమలు చేయలేమని, వాటిని అమలు చేయాలంటే పార్లమెంట్ ప్రత్యేక చట్టాలను రూపొందించాలని సుప్రీంకోర్టు ఏ కేసు సందర్భంగా తీర్పునిచ్చింది?**
ఎ) చరణ్‌లాల్ సాహు vs యూనియన్ ఆఫ్ ఇండియా
బి) ఎస్ఆర్ బొమ్మై vs యూనియన్ ఆఫ్ ఇండియా
సి) కామన్ కాజ్ vs యూనియన్ ఆఫ్ ఇండియా
డి) మినర్వా మిల్స్ vs యూనియన్ ఆఫ్ ఇండియా

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 131.ఎ | 132.బి | 133.డి | 134.ఎ |
| 135.ఎ | 136.డి | 137.సి | 138.ఎ |
| 139.బి | 140.సి | 141.బి | 142.డి |
| 143.బి | 144.డి | 145.బి | 146.డి |
| 147.ఎ | 148.ఎ | 149.సి | 150.బి |
| 151.సి | 152.బి | 153.డి | 154.సి |
| 155.ఎ | 156.డి | 157.డి | 158.ఎ |
| 159.సి | 160.ఎ | | |

**శైలేంద్రరెడ్డి**
ఫ్యాకల్టీ,
ఏకేఆర్ స్టడీ సర్కిల్, వికారాబాద్